ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 28.12.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈరోజు ఉత్తర కర్ణాటకలోని కార్వార్ నౌకాశ్రయంలో ఐఎన్ఎస్ కదంబను సందర్శిస్తారు.

2. ప్రధానమంత్రి నరేంద్రమోది అధ్యక్షత నిన్న న్యూఢిల్లీలో రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల ఐదవ జాతీయ సమావేశం జరిగింది.

3. కాంగ్రెస్ పార్టీ కేవలం రాజాకీయ లబ్ధి కోసమే 2005 జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో మహాత్మా గాంధీ పేరును చేర్చిందని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆరోపించారు.

4. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ , విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈ ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది.

**PRESIDENT KARNATAKA**

రాష్ట్రపతి ద్రౌప దీ ముర్ము ఈరోజు ఉత్తర కర్ణాటకలోని కార్వార్ నౌకాశ్రయంలో ఐఎన్ఎస్ కదంబను సందర్శిస్తారు. కర్ణాటక గవర్నర్ తావర్ చంద్ గెహ్లాట్, రాష్ట్ర మంత్రులు ద్రౌపది ముర్ముకు స్వాగతం పలుకుతారు. అనంతరం రాష్ట్రపతి కార్వా ర్ నౌకాశ్రయం నుండి ఒక జల అంతర్గామి లో సముద్రయానం చేస్తారు. కా గా విశాఖపట్నంలో 2006లో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం

తర్వాత సముద్రయానం చేయబోయే రెండవ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కావడం విశేషం. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో కర్ణాటకలో అధికారులు విస్తృత భద్రత ఏర్పాట్లు చేశారు. భారత వాయు ధళానికి చెందిన రెండు యుద్ధ విమానాల్లో ప్రయాణం చేసిన తొలి భారత రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము నిలిచారు.

**NSD**

**PM CHIEF SECRETARIES**

ప్రధానమంత్రి నరేంద్రమోది అధ్యక్షత నిన్న న్యూఢిల్లీలో రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల ఐదవ జాతీయ సమావేశం జరిగింది. ఈ సమావేశం ఈరోజు కూడా కొనసాగుతుంది. జాతీయ అభివృద్ధి ప్రాధాన్యతలపై నిర్ణయాత్మకమైన చర్చల ద్వారా కేంద్ర, రాష్ట్ర భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ సమావేశం ప్రారంభమైంది. ఈ సదస్సులో అన్ని రాష్ట్రాల కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు , ఉన్నతాధికారులు వివిధ రంగాల నిపుణులు పాల్గొం టున్నారు. ఈ సమావేశం కేంద్రం , రాష్ట్రాలు సహకరించుకునే వేదికగా నిలిచింది. వికసి క్ భా రత్ పై ఈ సమావేశం దృష్టి సారిస్తూ. రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు అనుసరించాల్సిన ఉత్తమ పద్ధతులు వ్యూహాలను గురించి చర్చించారు. ప్రాథమిక, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి, క్రీడలు, తదితర అంశాలపై ఈ సమావేశం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోంది. పరిపాలనలో సాంకేతికత అవకాశాలు, మెరుగైన సరఫరాలు, పరస్పర సంబంధాలు, ఆత్మ నిర్భర్ భారత్ , స్వదేశీ , వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా వ్యూహాలు వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తున్నారు.

**NSD**

**MORN. SONOWAL – SHIPBUILDING**

దేశీయ నౌకానిర్మాణ సామర్థ్యాన్ని బలోపేతం చేయడం , ప్రపంచ పోటీతత్వాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా 44 వేల 700 కోట్ల రూపాయల వ్యయంతో రెండు ప్రధాన నౌకానిర్మాణాలు చేపట్టనుందని కేంద్ర ఓడరేవులు, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ అన్నారు. దేశీయ నౌకానిర్మాణం స్థిరమైన , పారదర్శకమైన చట్రాన్ని సృష్టిస్తాయని అన్నారు . దేశా న్ని వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్ గా తీర్చిదిద్దడంలో ఇదొక కీలక ముందడుగని అన్నారు. ప్రధానమంత్రి

నరేంద్ర మో ది నాయకత్వం దేశ నౌకానిర్మాణ రంగానికి నిర్ణయాత్మక విధాన పునఃసృష్టిని ఇచ్చిందని సోనోవాల్  తెలిపారు. ఈ రెండు పథకాలు 2036 మార్చి 31 వరకు చెల్లుబాటులో ఉంటాయని చెప్పారు.

**NSD**

**BJP CONGRESS**

దేశానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న వివిధ సంస్థలతో కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ సంబంధాలు కలిగి ఉన్నారని బిజెపి ఆరోపించింది. న్యూఢిల్లీలో బిజెపి ప్రతినిధి   Sudanshu trivedi మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ సలహాదారు శ్యాంపిట్రోడా యాదృచ్ఛికంగా కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపాన్ని బయటపెట్టారని పేర్కొన్నారు. ప్రోగ్రెసివ్ అలైన్స్‌లోకాంగ్రెస్ భాగమని ఈ విషయంలో జర్మనీకి కూడా వెళ్లిందని పిట్రోడా అన్నారని ఆయన తెలిపారు. భారతదేశ ప్రజాస్వామ్య ప్రతిష్టను కించపరిచేందుకు రాహుల్ గాంధీ ప్రయత్నిస్తున్నారని త్రివేది విమర్శించారు.

Nsd

**MORN. SHIVRAJ - VIKSIT BHARAT G RAM G**

కాంగ్రెస్ పార్టీ కేవలం ఎన్నికల లబ్ధి కోసమే 2005 జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో మహాత్మా గాంధీ పేరును చేర్చిందని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆరోపించారు. నిన్న భోపాల్‌లో విలేకరులతో మాట్లాడుతూ మంత్రి... కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో MGNREGA పథకం అవినీతికి పర్యాయపదంగా మారిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ పథకానికి బడ్జెట్‌ను బాగా తగ్గించిందని ఆరోపించారు.   తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూలీలకు తగినంత పని లభించేలా చూడటానికి లక్షా 51 వేల కోట్ల రూపాయలకు పైగా ప్రతిపాదిత బడ్జెట్‌ను కేటాయించిందని మంత్రి తెలిపారు. వికసిత భారత్ కోసం గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించామని, అన్ని అభివృద్ధి పనులను గ్రామ పంచాయతీలే చేపడతాయని అన్నారు.  ఈ పథకం కింద యూపీఏ ప్రభుత్వం కేవలం రెండు లక్షల 13 వేల కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసిందని, అయితే నరేంద్ర మో ది ప్రభుత్వం  8 లక్షల 53 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు

చేసిందని చౌహాన్ స్పష్టం చేశారు.

బైట్ ... శివరాజ్ సింగ్ చౌహాన్

**NSD**

**PM – MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈ ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 12 9వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి , దూరదర్శన్ మొత్తం నెట్వర్క్ , AIR న్యూస్ వెబ్సైట్ , కేంద్ర సమాచార , ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది. తిరిగి రాత్రి 8 గంటలకు తెలుగు అనువాదం పున:ప్రసారం అవుతుంది.

**NSD**

**WOMEN'S CRICKET - IND VS SA**

కేరళ, తిరువనంతపురంలోని గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ స్టేడియంలో మహిళల నాలుగో టీ20 క్రికెట్ మ్యాచ్ ఈరోజు భారత్, శ్రీలంక జట్ల మధ్య జరుగుతుంది . ఈ మ్యాచ్ సాయంత్రం 7 గంటలకు ప్రారంభమవుతుంది. హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత మహిళల జట్టు ఇప్పటికే 5 మ్యాచ్‌ల సిరీస్‌లో 3-0 ఆధిక్యంలో ఉంది. సిరీస్‌లోని ఐదవ మ్యాచ్ మంగళవారం ఇదే వేదికపై జరుగుతుంది. శుక్రవారం జరిగిన 3వ మ్యాచ్‌లో, భారతజట్టు, శ్రీలంక ను 8 వికెట్ల తేడాతో ఓడించింది. అంతకుముందు , విశాఖపట్నంలో జరిగిన సిరీస్‌లోని మొదటి రెండు మ్యాచ్‌లలో , భారత్ జట్టు మంచి ప్రదర్శన కనబరిచి రెండు మ్యాచ్‌లలోనూ సునాయాసంగా విజయం సాధించింది.

**NSD**

**NATIONAL CONSUMER HELPLINE**

వినియోగదారు వ్యవహారాల విభాగం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ వినియోగదారుల హెల్ప్ లైన్.. 31 రంగాల్లో 45 కోట్ల రూపాయల ను తిరిగి వినియోగదారులకు ఇచ్చినట్లు కేంద్ర వినియోగదారు వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ తెలిపింది. గత ఎనిమిది నెలల్లో 67వేల వినియోగదారుల ఫిర్యాదులను ఈ హెల్ప్ లైన్ పరిష్కరించిందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ కామర్స్ రంగంలో అత్యధికంగా 39వేల ఫిర్యాదులు వచ్చాయని , ఇందులో 32 కోట్ల రూపాయలను రీఫండ్ చేయడంలో సహాయపడిందని తెలియజేసింది. దేశ వ్యాప్తంగా ఉన్న వినియోగదారులు తమ ఫిర్యాదులను నమోదు చేసేందుకు, పరిష్కారాలను పొందేందుకు జాతీయ వినియోగదారు హెల్ప్ లైన్ కీలక వేదికగా నిలుస్తోందని మంత్రిత్వ శాఖ తెలిపింది. వినియోగదారులు తమ ఫిర్యాదులను 17 భాషల్లో 1-9-1-5 నెంబర్ ద్వారా నమోదు చేసుకోవచ్చు.

NSD

**IMD WEATHER**

రానున్న రెండు రోజుల్లో బీహార్ , హర్యానా , చండీగర్ , ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్ , పంజాబ్ రాష్ట్రాల్లో దట్టమైన పొగ మంచు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలుపుతూ.. ఎరుపు హెచ్చరిక జారీ చేసింది. ఈశాన్య భారతదేశంలో ఒడిస్సా , పశ్చిమ బెంగాల్ , సిక్కిం , ఉత్తరాఖండ్లో ఒకటో తేదీ వరకు దట్టమైన పొగ మంచు కమ్ముకునే అవకాశం ఉందని IMD పేర్కొంది. జార్ఖండ్ , ఉత్తరప్రదేశ్, బీహార్ , ఉత్తరాఖండ్లో , ఈరోజు తీవ్రమైన చలి వాతావరణం నెలకొంటుందని ఆ శాఖ పేర్కొంది.

NSD

**PARAS::RZ EP-I 27-12-2025**
**PRESIDENT-KARNATAKA**

President Droupadi Murmu is visiting INS Kadamba Naval base in Karwar in North Karnataka tomorrow. She will be flying into Karwar Naval base from Goa where Karnataka Governor Thaawarchand Gehlot and State Ministers will welcome her. After visiting the base, the President will take a sortie aboard a submarine from the Karwar Harbour. She will be the second President to undertake a submarine voyage following former President A P J Abdul Kalam who was aboard a naval submarine in 2006 at Visakhapatnam. In view of the President’s visit and the submarine sortie,

the local authorities have implemented security measures. They have imposed a prohibition of fishing activities along an 18 kms stretch of the coastline from Karwar to Majali. President Murmu is the first President of India to have taken sortie in two fighter aircraft of the Indian Air Force. She flew in Rafale on October 29 this year and took a sortie in Sukhoi 30 MKI in 2023.

<><><><>**SUDHINDRA/ BENGALURU/ MAIL/ 1732 HRS.**

**MK MP-I 28.12.2025**

**MORN. PM-CHIEF SECRETARIES**

Prime Minister Narendra Modi will chair the fifth National Conference of Chief Secretaries in New Delhi today. He had also chaired the meeting yesterday. In a social media post, Mr Modi said that during the conference, he had insightful discussions on various issues relating to governance and reforms. The three-day Conference which began on Friday, is aimed at strengthening Centre-State partnership through structured and sustained dialogue on national development priorities.

Anchored in the Prime Minister's vision of cooperative federalism, this Conference serves as the forum where Centre and States collaborate, designing a unified roadmap to maximise country's Human Capital potential and accelerate inclusive and future-ready growth. The meeting focuses on the theme 'Human Capital for Viksit Bharat' covering best practices and strategies for states and Union Territories to follow. Under this theme, special emphasis for detailed discussion, is being placed on five key areas including Early Childhood Education, Schooling, Skilling, Higher Education, Sports and Extracurricular activities. The conference features six special sessions focusing on Deregulation in States; Technology in Governance-Opportunities, Risks, and Mitigation; AgriStack for Smart Supply Chains and Market Linkages; One State, One World-Class Tourist Destination; Atmanirbhar Bharat and Swadeshi; and Strategies for a Post-Left Wing Extremism Future.

<><><>cb/**DIPENDRA/0357HRS**

**MK MP-I 28.12.2025**

**MORN. SHIVRAJ - VIKSIT BHARAT G RAM G**

Union Rural Development Minister Shivraj Singh Chouhan hitout at the Congress alleging that the party had included the name of Mahatma Gandhi in National Rural Employment Guarantee Act 2005 only for electoral

gains. Talking to reporters in Bhopal yesterday, Mr Chouhan said, during the Congress government, MGNREGA became synonymous with corruption. He said the Congress party had repeatedly reduced the MGNREGA budget. He alleged that the opposition has consistently used Mahatma Gandhi's name for electoral gains.

The Minister said, a proposed budget of over one lakh 51 thousand crore rupees has been allocated to ensure that laborers get sufficient work. He said, for a viksit Bharat, the focus is on developing villages, where all development work will be carried out by the Gram Panchayat. Mr Chouhan highlighted that under MGNREGA, the UPA government had spent only two lakh 13 thousand crore rupees, while the Narendra Modi government spent over eight lakh 53 thousand crore rupees.

**(S/B-Shivraj Singh Chouhan https://x.com/ians_india/status/2004944476683559156?s=20 )**

The Minister said, under the Viksit Bharat: G RAM G scheme, it has been decided that decisions will no longer be made in Delhi, but at the village level. He said, Gram Panchayats will sit together and prepare their own development plans. He emphasized that the number of guaranteed workdays has been increased from 100 to 125 days. Mr Chouhan also highlighted that there is a provision for unemployment allowance in the new act, if work is not provided within the stipulated time.

The Rural Development Minister emphasized that the new Act makes social audits mandatory and places special focus on the active participation of women, self-help groups, and the community. He said, special arrangements have been made to ensure that the most backward Panchayats, receive more funds, greater support, and enhanced opportunities. He added that special focus has been placed on sustainable income generation through transparent and timely payments, asset creation, and livelihood-linked works.

**<><>CB/DIPENDRA/VIPIN KUMAR MISHRA/BHOPAL/MAIL/ 0457HRS**

**MK MP-I 28.12.2025**

**PM - MANN KI BAAT**

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat programme on Akashvani today at 11 AM. It will be the 129th episode of the monthly radio

programme. The programme will be broadcast across the entire Akashvani and Doordarshan network, the AIR News website, and the Newsonair mobile app. It will also be live-streamed on the YouTube channels of AIR News, DD News, the PMO, and the Ministry of Information and Broadcasting. Akashvani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

**<><>cb/PALLAVI/0343HRS**

**MK MP-I 28.12.2025**

**MORN. SONOWAL - SHIPBUILDING**

Government has notified the operational guidelines for two major shipbuilding initiatives worth 44,700 crore rupees outlay, which are aimed at strengthening India's domestic shipbuilding capacity and improving global competitiveness. The initiatives are -the Shipbuilding Financial Assistance Scheme and the Shipbuilding Development Scheme.

Ports, Shipping and Waterways Minister Sarbananda Sonowal said that these guidelines create a stable and transparent framework that will revive domestic shipbuilding, boosting forward and backward linkage. He said, this will enable large-scale investment and build world-class capacity, positioning India as a major maritime nation on the path to Viksit Bharat and Aatmanirbhar Bharat. Mr Sonowal said, Prime Minister Narendra Modi's leadership has given India's shipbuilding sector a decisive policy reset. He said, both the schemes will remain valid until 31st March, 2036.

Under the Shipbuilding Financial Assistance Scheme, which has a total corpus of 24 thousand 736 crore rupees, the government will provide financial assistance ranging from 15 per cent to 25 per cent per vessel, depending on the vessel category. The scheme introduces graded support for small normal, large normal and specialised vessels. The scheme provides for the establishment of a National Shipbuilding Mission to ensure coordinated planning and execution of shipbuilding initiatives.

The Shipbuilding Development Scheme, with a budgetary outlay of 19 thousand 989 crore rupees, focuses on long-term capacity and capability creation. The scheme provides for the development of greenfield shipbuilding clusters, modernisation of existing brownfield shipyards, and the establishment of an India Ship Technology Centre under the Indian Maritime University to support research, design, innovation and skills development.

<><>cb/DIPENDRA/0537HRS

**PARAS EP-I 27.12.2025**

**NATIONAL CONSUMER HELPLINE**

The National Consumer Helpline, the flagship initiative of the Department of Consumer Affairs has facilitated refunds amounting to 45 crore rupees across 31 sectors. The Ministry of Consumer Affairs, Food and Public Distribution informed that the initiative has addressed over 67 thousand consumer grievances in the last eight month. It added that with over 39 thousand grievances the e-commerce sector recorded the highest number of grievances and refunds, resulting in refunds of 32 crore rupees. Furthermore, the Ministry also highlighted that the helpline has emerged as a single point of access for consumers across the country to seek grievance redressal at the pre-litigation stage. Consumers can register their grievances in 17 languages through a toll-free number 1915.

**<><>SAMARTH/NITIKA/1537 HRS**

**MK MP-II 28.12.2025**

**WOMEN'S CRICKET - IND VS SA**

In Women's Cricket, India will take on Sri Lanka in the 4th T20 International at the Greenfield International Stadium in Thiruvananthapuram, Kerala today. The match will begin at 7 this evening. Harmanpreet Kaur led Women in Blue are already leading the 5-match series with an unassailable lead of 3-Nil. The fifth match of the series will be played on Tuesday at the same venue. In the last match played on Friday, Hosts India defeated the visitors by 8 wickets. Earlier, in the first two matches of the series in Visakhapatnam, India won both the matches comfortably by showing all-round performance. The series was crucial for India as part of Women's T20 World Cup preparations. The series also set a stage to tune skills for the Women’s Premier League beginning next month.

**KAUMUDEE/CHIRAG/NET/0551 HRS**

**BHUPENDRA DP-I 27.12.2025**

**IMD- WEATHER**

India Meteorological Department (IMD) has issued a red colour warning predicting dense to very dense fog over Bihar, Haryana,

Chandigarh, Delhi, Himachal Pradesh, and Punjab for the next three days. The MeT department said that dense fog conditions are expected over parts of North East India, Odisha, Sub Himalayan West Bengal, Sikkim and Uttarakhand till 1st of next month. The weather agency also predicted cold to severe cold day conditions over Jharkhand, Uttar Pradesh, Bihar and Uttarakhand tomorrow. Thunderstorms and lightning with gusty winds are also expected to prevail over Andaman and Nicobar Islands till 30th of this month.

Meanwhile, the air quality in Delhi-NCR has been registered in the very poor category. According to the Central Pollution Control Board, the average Air Quality Index (AQI) of the National Capital was recorded at 371 as of 1 PM today.

**<><>ADITYA/1351 HRS**